నమస్తే తెలంగాణ
నిపుణ II Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీ పరీక్షల ప్రత్యేకం
శుక్రవారం 3 నవంబర్ 2023

అనువైన/ సహజ వాతావరణంలో పూర్తిచేసే హృదయపూర్వకమైన కృత్యమే ప్రకల్పన అన్నది ఎవరు?
డబ్ల్యు.హెచ్.కిల్‌పాట్రిక్

'ప్రాజెక్ట్ అంటే పాఠశాలలోకి దిగుమతి చేసిన నిజ జీవిత భాగం' అని చెప్పినవారు?
బల్లార్డ్

సమస్యాకృత్యాన్ని దాని సహజ వాతావరణంలో పరిష్కారం చేయడమే ప్రకల్పన అని పేర్కొన్నవారు?
స్టీవెన్‌సన్

# 'సలీం అలీ' పక్షి సంరక్షణ కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది?

**43. జతపరచండి**

| **పదార్థం** | **స్పర్శకోణం** |
|---|---|
| ఎ) పాదరసం | 1. $0^{o}$ |
| బి) స్వచ్ఛమైన నీరు | 2. $8-9^{o}$ |
| సి) వెండితో నీరు | 3. $90^{o}$ |
| డి) సాధారణ నీరు | 4. $135^{o}-140^{o}$ |

1) ఎ-2, బి-3, సి-4, డి-1
2) ఎ-4, బి-1, సి-3, డి-2
3) ఎ-1, బి-4, సి-2, డి-3
4) ఎ-3, బి-2, సి-1, డి-4

**44. ఒక క్వింటాల్ దేనికి సమానం?**
1) 200 కిలో గ్రాములు
2) 150 కిలో గ్రాములు
3) 100 కిలో గ్రాములు
4) 250 కిలో గ్రాములు

**45. రేడియో ధార్మిక శక్తిని కనుగొన్నది?**
1) హెన్రీ బెక్వెరెల్ 2) ఒట్టోహాన్
3) జె.జె థాంప్సన్ 4) జాన్ కార్‌బెట్ట

**46. కింది వాటిలో సరికానిది?**
1) కొలాన్ పైన బాహ్యంగా ఉబికి ఉండే కోష్టాలను హాస్ట్రా అంటారు.
2) చిన్న పేగులోని చిన్న వేళ్లు లాంటి ముడతలను ఆంత్రచూషకాలు అంటారు
3) పెద్ద పేగులో ఉండే కోష్టకాలను మైక్రో విల్లై అంటారు.
4) ఆంత్ర చూషకాలపై ఉండే స్తంభాకార ఉపకళా కణాలపై ఉండే నిర్మాణాలు మైక్రోవిల్లై.

**47. సరైన దాన్ని గుర్తించండి.**
1) గుండె నుంచి ఊపిరితిత్తులకు ముదురు ఎరుపు రంగులో ఉండే ఆక్సిజన్ రహిత రక్తం ప్రవహిస్తుంది.
2) ఊపిరితిత్తుల నుంచి గుండెకు ప్రకాశవంతమైన ఎరుపు రంగు ఆక్సిజన్ సహిత రక్తం ప్రవహిస్తుంది.
3) గుండె నుంచి ఊపిరితిత్తులకు-ముదురు ఎరుపు రంగు ఆక్సిజన్ సహిత రక్తం ప్రవహిస్తుంది.
4) 1, 2 రెండూ సరైనవే

**48. మానవ దేహంలో ద్రవాలు, వాటిలోని అయానుల గాఢతలను అదుపులో ఉంచేది?**
1) ప్లీహం 2) మెదడు
3) ఊపిరితిత్తులు 4) మూత్రపిండం

**49. కింది వాటిని జతపరచండి?**

| **జంతువు** | **గుండెలోని గదుల సంఖ్య** |
|---|---|
| ఎ) సొరచేప | 1) పదమూడు |
| బి) కప్ప | 2) నాలుగు |
| సి) బొద్దింక | 3) రెండు |
| డి) తిమింగలం | 4) మూడు |
| | 5) ఐదు |

**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ-3, బి-4, సి-1, డి-5
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-4, బి-3, సి-1, డి-2

**50. ఒక గ్రాము కొవ్వు నుంచి లభించే శక్తి**
1) 9 కిలోల క్యాలరీలు
2) 6 కిలో క్యాలరీలు
3) 4 కిలో క్యాలరీలు
4) 18 కిలో క్యాలరీలు

**51. కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ) అనుమస్తిష్కం, మజ్జాముఖం ముందు మెదడులో భాగంగా ఉంటాయి
బి) అను మస్తిష్కం, మజ్జాముఖం వెనుక మెదడులో భాగంగా ఉంటాయి.
సి) హైపోథలామస్ పీయూష గ్రంథిని నియంత్రిస్తుంది
1) ఎ, సి 2. బి, సి
3) సి 4) బి

**52. సరికాని వాక్యాన్ని గుర్తించండి?**
1) వినాళ గ్రంథుల వ్యవస్థను అంతస్రావి వ్యవస్థ అంటారు.
2) పీయూష గ్రంథిని మాస్టర్ ఆఫ్ ఎండోక్రైనల్ ఆర్కెస్ట్రా అంటారు
3) పీయుష గ్రంథి శరీరంలోని అన్ని గ్రంథులను నియంత్రిస్తుంది.
4) హార్మోన్ల పరిమాణం, అవి విడుదలయ్యే సమయం మన శరీరంలో అంతర్గతంగా నిర్మితమైన పునఃశ్చరణ యాంత్రికతను నియంత్రిస్తుంది.

**53. కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| 1) తల | ఎ) 4 |
| 2) వెన్నెముక | బి) 2 |
| 3) గొంతు ఎముక | సి) 26 |
| 4) భుజవలయం | డి) 25 |
| 5) కటి వలయం | ఇ) 22 |
| 6) ఉరః పంజరం | ఎఫ్) 1 |

1)1-ఇ, 2-సి, 3-ఎఫ్, 4-బి, 5-ఎ, 6-డి
2)1-ఎ, 2-బి, 3-డి, 4-సి, 5-ఇ, 6-ఎఫ్
3)1-ఇ, 2-సి, 3-ఎఫ్, 4-ఎ,5-బి, 6-డి
4)1-బి, 2-ఎ,3-ఎఫ్, 4-డి, 5-సి, 6-ఎ

**54. మానవ శరీరంలో అతి పెద్ద అవయవం?**
1) మెదడు 2. గుండె
3) చర్మం 4. వెన్నెముక నరాలు

**55. కింది వాటిలో అలైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించినది కానిది?**
1) విచ్ఛిత్తి 2) కోరకీభవనం
3) సిద్ధబీజం 4) సంయుక్తబీజం

**56. కింది వాటిలో జతపరచండి**

| **వ్యాధి** | **కారణమైన సూక్ష్మజీవి** |
|---|---|
| ఎ) కలరా | 1) శిలీంధ్రం |
| బి) అమ్మోరు | 2) వైరస్ |
| సి) మలేరియా | 3) బ్యాక్టీరియా |
| డి) గోధుమపొట్టు | 4) ప్రొటోజోవా |

**సరైన జతలను/ జవాబును ఎంపిక చేయండి?**
1) ఎ-3, బి-2, సి-4, డి-1
2) ఎ-4, బి-1, సి-3, డి-2
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-3, బి-4, సి-2, డి-1

**57. కింది వాటిలో ప్రోటోకార్డేటా వర్గానికి చెందని జీవి ఏది?**
1) బెలనోగ్లోసెస్ 2) హెర్డ్ మేనియా
3) ఆంఫియాక్సిస్ 4) ప్లనేరియా

**58. కొత్తిమీర (ధనియాలు) శాస్త్రీయ నామం**
1) కొరియాండర్ సెటైవమ్
2) డాకస్ కరోటా
3) ట్రైడాక్స్ ప్రొకంబెన్స్
4) క్యుమినమ్ సిమినమ్

**59. కిరణజన్య సంయోగ క్రియలో కాంతి ఏ విధంగా ఉపయోగ పడుతుంది?**
1) నీటిని విశ్లేషించడానికి
2) పత్ర హరిత సంశ్లేషణకు
3) పిండి పదార్థాల తయారీకీ
4) నీటి ఉత్పత్తికి

**60. మానవుల్లో ప్రతి శుక్రకణం, ఫలదీకరణం చెందని అండం వేటిని కలిగి ఉంటాయి ?**
1) శుక్రకణంలో క్రోమోజోమ్‌లు, అండంలో DNA
2) పూర్తిగా 23 జతల క్రోమోజోమ్‌లు
3) 23 జత కట్టని క్రోమోజోమ్‌లు
4) X,Y క్రోమోజోమ్‌లు

**161. సముద్రపు నీటి నుంచి ఉప్పు సంగ్రహించే వారిలో కనిపించే వ్యాధి?**
1) గాయిటర్
2) శ్వాస సంబంధ వ్యాధులు
3) 1, 2 4) క్యాన్సర్




**62. మేఘ బీజనం (Cloud Seeding) ద్వారా కృత్రిమ వర్షాలను కురిపించడానికి వాడే రసాయనం?**
ఎ) సిల్వర్ అయోడైడ్
బి) సోడియం క్లోరైడ్
సి) సిల్వర్ సల్ఫైడ్
డి) సోడియం కార్బోనేట్
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) ఎ, డి

**63. 'విభజించడానికి వీలుకాని అతి చిన్న కణమే పరమాణువు' అని ప్రతిపాదించినవారు?**
1) రూథర్‌ఫర్డ్ 2) స్టోనీ
3) గోల్డ్ స్టీన్ 4) జాన్ డాల్టన్

**64. కింద ఇచ్చిన మూలకాల్లో హాలోజన్ ఏది?**
ఎ) ఫ్లోరిన్ బి) బ్రోమిన్
సి) క్లోరిన్ డి) అయోడిన్
ఇ) హైడ్రోజన్
1) ఇ 2) ఎ
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**65. ఆవర్తన పట్టికలోని మొదటి మూలకమైన హైడ్రోజన్ ఆక్సిజన్‌తో ఏర్పరిచే సమ్మేళనం**
1) నీరు
2) హైడ్రోజన్ పెరాక్సైడ్
3) 1, 2 4) ఏదీకాదు

**66. నూనెల హైడ్రోజనీకరణం దేనికి ఉదాహరణ?**
1) ఆక్సీకరణం 2) క్షయకరణం
3) హైడ్రోజన్ 4) జలవిశ్లేషణ

**67. సల్ఫ్యూరికామ్లం తయారీకి అవసరమైన వాయువు లేవి?**
ఎ) ఆక్సిజన్ బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) హైడ్రోజన్ సల్ఫైడ్
1) బి 2) ఎ, బి
3) ఎ, సి 4) పైవన్నీ

**68. వరదల తర్వాత మొక్కల పెరుగుదల మీద సముద్రజలం చూపే హానికరమైన ప్రభావం?**
1) నీటి నిల్వకు దారితీయడం
2) నీటిలో ఉప్పు పరిమాణం ఎక్కువై నీరు విషపూరితం కావటం
3) నీటిని పీల్చుకోకుండా మొక్క వేళ్లను నిరోధించడం
4) మృత్తికలను మరింత ఆమ్లం చెయ్యటం

**69. సున్నపురాయి ఆధారిత గుహల్లో కనిపించే స్టాలక్టైట్‌లు, స్టాలగ్మైట్‌లలో ఉండే రసాయన పదార్థం?**
1) కాల్షియం క్లోరైడ్
2) కాల్షియం సల్ఫేట్
3) కాల్షియం కార్బొనేట్
4) కాల్షియం ఫాస్ఫేట్

**70. సౌందర్య సాధనమైన పౌడర్‌లో ఉపయోగించే పదార్థాలు**
1) అపారదర్శకత కోసం టైటానియం డై ఆక్సైడ్
2) శోషణ కోసం కాల్షియం కార్బోనేట్
3) జారుడు గుణం కోసం టాల్క్ (మెగ్నీషియం సిలికేట్)
4) పైవన్నీ

**71. ఏవి కలిగి ఉండటం వల్ల బండరాళ్ల నుంచి ప్రవహించే నీరు కఠినంగా మారుతుంది?**
1) కాల్షియం కార్బోనేట్
2) సోడియం క్లోరైడ్
3) సోడియం కార్బోనేట్
4) సోడియం ఫాస్ఫేట్

**72. అగ్గిపుల్ల తయారీలో వాడే ఫాస్ఫరస్ రూపాంతరం ఏది?**
1) తెల్ల భాస్వరం 2) ఎర్రభాస్వరం
3) నల్ల భాస్వరం 4) స్కార్లెట్ భాస్వరం

**73. నిశ్చితం(A): ఆక్సిజన్ స్వయంగా మండదు (దహన శీలి కాదు).**
**కారణం(R): ఆక్సిజన్ మండటానికి సహాయం చేస్తుంది.**
1) (A), (R) రెండూ సరైనవి. (A)కు (R) సరైన వివరణ
2) (A),(R) రెండూ సరైనవే, కానీ(A) కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైనది, కానీ (R) సరైనది కాదు
4)(A) సరైనది కాదు, కానీ (R) సరైనది

**74. గోళ్లు, వెంట్రుకలు కాలినప్పుడు దుర్వాసన రావడానికి కారణమైన మూలకం.**
1) సల్ఫర్ 2) ఫాస్ఫరస్
3) మెగ్నీషియం 4) కార్బన్

**75. పాలిస్టర్, నూలు మిశ్రమం వల్ల ఏర్పడేది?**
1) పాలిస్టర్ 2) పాలీకాట్
3) టెరిస్కిల్ 4) టెరిడోల్

**76. దేశంలోని ఏ రాష్ట్రాల మీదుగా కర్కటరేఖ వెళుతుంది?**
1) రాజస్థాన్, బిహార్, మేఘాలయ
2) గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర
3) ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మణిపూర్
4) పశ్చిమబెంగాల్, త్రిపుర, జార్ఖండ్

**77. కింది వాటిని జతపపచండి.**

| | |
|---|---|
| 1) $10^{O}$ ఛానల్ | ఎ. భారతదేశానికి, మయన్మార్ దేశానికి మధ్య |
| 2) $8^{O}$ ఛానల్ | బి. మినికాయ్ దీవి, సుహేళి దీవుల మధ్య |
| 3) $9^{O}$ ఛానల్ | c. మినికాయ్ దీవి, మాల్దీవుల మధ్య |
| 4) కోకో ఛానల్ | సి. లిటిల్ అండమాన్, కార్ నికోబార్‌లమధ్య |

1) i-b, ii – a, idi – d, iv-c .
2) i-d, ii-c, iii – a, iv-b.
3) i- a, ii – b, iii – c, iv-d
4) i-d, ii – c, iii – b, iv-a

**78. కింది వాటిలో హిమాద్రి పర్వత శిఖరాలకు చెందనది ఏది?**
1) మకాలు 2) నందాదేవి
3) నంగాప్రభాత్ 4) హిడెన్ పీక్

**79. కింది వాటిలో సరికానిది ఏది?**
1) ఎల్‌నినో అనేది ఒక శీతల ప్రవాహం
2) ఎల్‌నినో వల్ల భారతదేశంలో కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయి
3) ఎల్‌నినో పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతుంది
4) భారతదేశ సంవత్సర సగటు వర్షపాతం 117 సెం.మీ

**80. 'సలీం అలీ' పక్షి సంరక్షణ కేంద్రం ఏ రాష్ట్రం లో ఉంది?**
1) జమ్మూకశ్మీర్ 2) బిహార్
3) ఉత్తరప్రదేశ్ 4) పశ్చిమ బెంగాల్

**81. కింది వాటిని జతపరచండి.**

| **జాతీయ పార్కులు** | **రాష్ట్రాలు** |
|---|---|
| ఎ) నందన్ కానన్ | 1) మహారాష్ట్ర |
| బి) కజిరంగ | 2) మధ్యప్రదేశ్ |
| సి) బంధవాగర్ | 3) ఒడిశా |
| డి) మేల్‌ఘాట్ | 4) అస్సోం |

1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-4, బి-3, సి-1, డి-2
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-3, బి-4, సి-2, డి-1

**82. కింది వాటిని జతపరచండి?**

| **నది** | **జన్మస్థలం** |
|---|---|
| ఎ) సట్లెజ్ | 1) రోహతంగ్ |
| బి) రావి | 2) రాకస్ సరస్సు |
| సి) బియాస్ | 3) బాల్‌లాస్‌చెలా కనుమ |
| డి) చీనాబ్ | డి) రోహతంగ్ కనుమ |

1) ఎ-1, బి-2, సి-4, డి-3
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-2, బి-1, సి-4, డి-3
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**83. ప్రవాహం ఆధారంగా కింది ఏ నదుల వరుస సరైంది?**
1) గోదావరి, మహానది, పెన్నా, కావేరి
2) మహానది, గోదావరి, కావేరి, పెన్నా
3) కావేరి, గోదావరి, పెన్నా, మహానది
4) మహానది, గోదావరి, పెన్నా, కావేరి

**84. ప్రతిపాదన(ఎ): ప్రాజెక్టులను నిర్మించడం వల్ల కృత్రిమ సరస్సులు ఏర్పడతాయి.**
**కారణం (ఆర్): గోవిందవల్లభ్ పంత్ సాగర్ సరసు ఇందిరాసాగర్ ప్రాజెక్టు వల్ల ఏర్పడింది.**
సరైనదాన్ని గుర్తించండి?
1) (ఎ), (ఆర్) సరైనవే, (ఆర్), (ఎ)కు సరైన వివరణ
2) (ఎ), (ఆర్) సరైనవే, (ఆర్), (ఎ)కు సరైన వివరణ కాదు
3) (ఎ) నిజం కానీ (ఆర్) తప్పు
4) (ఎ) తప్పు కానీ (ఆర్) నిజం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 43-2 | 44-3 | 45-1 | 46-3 |
| 47-4 | 48-4 | 49-2 | 50-1 |
| 51-2 | 52-3 | 53-3 | 54-3 |
| 55-4 | 56-1 | 57-4 | 58-1 |
| 59-1 | 60-3 | 61-3 | 62-1 |
| 63-4 | 64-4 | 65-3 | 66-2 |
| 67-2 | 68-3 | 69-3 | 70-4 |
| 71-1 | 72-2 | 73-2 | 74-1 |
| 75-2 | 76-4 | 77-4 | 78-4 |
| 79-1 | 80-1 | 81-2 | 82-3 |
| 83-4 | 84-3 | | |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్